



# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

ఆదివారం, నవంబర్ 19, 2023 పేజీలు :


## తెలంగాణలో ప్రజాస్వామ్యం గెలువాలి

- నాయిని రాజేందర్ రెడ్డి, చాడ వెంకట్ రెడ్డి, తక్కళ్ళపెల్లి శ్రీనివాస్ రావు

**హనుమకొండ, నవంబర్ 18, మనం న్యూస్ :** హనుమకొండ విశాల్ భవన్ లో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్ తో పాటు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడతూ సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి బిఆర్ఎస్, బిజెపికి వ్యతిరేకంగా కలిసి పోరాటం చేస్తున్నాం, దేశ వ్యాప్తంగా 5 రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి, తెలంగాణ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలువాలి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో వరంగల్ లో పెద్ద ఎత్తున ఉద్యమం చేసాం. ఆనాటి ఉద్యమకారులు కనుమరుగైనారు, తెలంగాణ ఉద్యమంలో లేని నాయకులకు మంత్రి పదవులు పొందారు, కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగిపోయింది, మెడిగడ్డ కుంగిపోయింది. అవినీతి పెరిగిపోయింది తెలంగాణ రాష్ట్రం 5 లక్షల కోట్ల అప్పుకు చేరింది, 610 జీఓ కోసం కొట్లాడినం, రైతుబంధు వ్యవసాయం చేసేవారు కి అందాలి భూ స్వాములకు కాదు. ధరణి పోర్టల్ ద్వారా చాలా మంది రైతులు నష్ట పోయారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడంలో విఫలమయ్యడు. నాయిని రాజేందర్ రెడ్డి అనేక సేవలు చేసాడు, ప్రజాల మనిషి సీపీఐ పార్టీ తరుపున మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఇంచార్జి వరంగల్ వెస్ట్ సంజయ్ జాగీర్దార్, కార్పోరేటర్ తోట వెంకటేశ్వర్లు, టిపిసిసి మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రహీమున్నిసా బేగం, తక్కలపల్లి శ్రీనివాస్ రావు, బిక్షపతి, రవీందర్, మేకల రవి తదితరులు పాల్గొన్నారు,

## అధికారంలోకి వస్తుంది కాంగ్రెస్

- ఆరు గ్యారెంటీలను ఇస్తుంది కాంగ్రెస్
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర



**లింగాల ఘన్‌పూర్, నవంబర్ 18, మనం న్యూస్ :** లింగాల ఘనపూర్ మండల పరిధిలోని మందోనీ గూడెంలో రచ్చబండ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర శనివారం పాల్గొన్నారు. రచ్చబండ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మాట్లాడుతూ మాకు సరైన రోడ్డు మార్గాలు గాని తాగునీరు కానీ ఇండ్లు గాని ఇలాంటి లేవు గ్రామపంచాయతీ మారడం వల్ల మా బతుకులు మారలేదని తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ కేసీఆర్ కొత్తగా జిల్లాలు, కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి కనీసం ఆ గ్రామాల్లో కావలసిన మౌలిక సదుపాయాలను కూడా కలిగించలేనటువంటి దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది ప్రతి గ్రామానికి కావలసినటువంటి విద్యా వైద్యం రవాణా సౌకర్యాలు లాంటివి కలిపించలేనటువంటి దుర్మార్గమైన పాలన ఈ కేసీఆర్ పాలన 10 సంవత్సరాలు మాయమాటలు చెప్పుకుంటూ వచ్చిన డబుల్ బెడ్రూం కట్టిస్తా మొదట మేమే కట్టిస్తామని చెప్పి ఎలక్షన్స్ అయిపోయిన తర్వాత కేటీఆర్ ఐదు లక్షలు ఇస్తామని చెప్పి మరుసటి సంవత్సరం ఆర్థిక మంత్రి హరీష్ రావు కేవలం 3 లక్షల ఇస్తానని మాయ మాటలు చెప్పుకుంటూ ప్రజలను మభ్య పెట్టుకుంటూ సంవత్సరాలు గడిపారే తప్ప ఒక్క ఇల్లైనా కూడా కట్టలేనటువంటి పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది కావున డబుల్ బెడ్ ఇండ్లు వచ్చిన వాళ్ళందరూ బిఆర్ఎస్ పార్టీకి ఓటేయం డి. డబుల్ బెడ్రూంలు రానటువంటి వాళ్ళు కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలి దళిత బంధు వచ్చిన వాళ్ళందరూ బిఆర్ఎస్ పార్టీకి ఓటేయండి దళిత బంధు రానటువంటి వారందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంద సంఘాల అధ్యక్షులు, యువజన నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## ఇందిరపై అసభ్య పదాలను వెనక్కి తీసుకోవాలి



- కడియం శ్రీహరి పై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశా
- ఓడిపోతామనే భయం తోటే కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరా పైన అసభ్య పదజాలం
- ఏఐసిసి అధికార ప్రతినిధి డోలీ శర్మ

**స్టేషన్ ఘనపూర్, నవంబర్ 18, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ లో రానున్న శాసనసభ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కడియం శ్రీహరి ఓటమి భయంతోటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరపై అసభ్యకరమైనటువంటి పదాలను వాడాడని వెంటనే వాటిని విరమించుకోవాలని-మిగతా 2లో

## ఇల్లు కట్టుకోవాలంటే జాగ్రత్త వహిస్తాం...

## మేడిగడ్డ బ్యారేజ్ ఎలా కట్టావు కేసీఆర్

- అంత అవినీతి పాలన,కోట్లాది రూపాయలు వృధా
- అధికారం వస్తే 2లక్షల ఉద్యోగాలు
- మాజీపిసిసి అధ్యక్షులు హన్మంతరావు, ఏఐసీసీ అధికార ప్రతినిధి డాలి శర్మ



**లింగాలఘణపురం, నవంబర్ 18, మనం న్యూస్ :** ఒక్క ఇల్లు కట్టుకోవాలంటేనే ఎన్నో విధాలుగా ఆలోచన చేసి కట్టుకుంటాం,మన ముఖ్యమంత్రి కేసీఆర్ కోట్లాది రూపాయలు పోసి మేడిగడ్డ బ్యారేజ్ ను కట్టడని ఆ బ్యారేజ్ కుంగిపోయింది అని ప్రజా సొమ్మును వృధా చేస్తున్నాడని, మాజీ పిసిసి అధ్యక్షులు హన్మంతరావు విమర్శించాడు, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన గడపగడపకు ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని సిరిపురం గ్రామంలో జరిగిన సమావేశానికి అతిథులుగా. ఏఐసీసీ అధికార ప్రతినిధి డాలి శర్మ, మాజీ పిసిసి అధ్యక్షులు హనుమంతరావు హాజరయ్యారు, ఈ సందర్భంగా డాలి -మిగతా 2లో

## బీఎస్పీ విస్తృతంగా ఎన్నికల ప్రచారం



**కాటారం, నవంబర్ 18, మనం న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాటారం మండలంలోని ఒడిపిలవంచ, వీరాపూర్ జాదరావుపేట గ్రామలతో పాటు గత రెండు రోజులుగా కాటారం, దంతలపల్లి,నస్తూరు పల్లి, మద్దులపల్లి, ప్రతాప్ గిరి, మగ్రిపల్లి గ్రామాలలో గడప గడపకు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేయడం తోపాటు ,ప్రతి వ్యక్తికి బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల నారాయణరెడ్డి ఏనుగు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడమైనది, అదేవిదంగా మహనీయుల ఆశయాలను గురించి,బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న కృషిని గురించి,బహుజన సమాజ్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న పది అంశాలను ప్రతి ఒక్క వ్యక్తికి వివరించారు, ఈ కార్యక్రమం లో కాటారం మండల ప్రధాన కార్యదర్శి యం డి మౌలానా, బి ఎస్ పి నాయకులు సెక్టర్ అధ్యక్షులు బీరెల్లి మహేష్, బియస్పి నాయకులు రాజ్,కిరణ్, శ్రీనివాస్, సుధాకర్, రజిత, పోసయ్య,వేణు తదితరులు పాల్గొన్నారు

## ఎర్రబెల్లి దయాకర్ రావును అత్యధిక మెజారిటీ తో గెలిపించాలి

### -ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు



**పాలకుర్తి, నవంబర్ 18, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎర్రబెల్లి దయాకర్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ తొర్రూరు పట్టణంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషా దయాకర్ రావు ప్రచారం నిర్వహించారు.

## పెన్షనర్ల సేవలో ఎన్ఎఫ్ఐఆర్



**కాజీపేట, నవంబర్ 18, మనం న్యూస్ :** రైల్వే పెన్షనర్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎన్ఎఫ్ఐఆర్) కాజీపేట అసిస్టెంట్ సెక్రటరీ జి కుమారస్వామి పెన్షనర్ మండ సరోజనబాయ్ లైఫ్ సర్టిఫికెట్ కోసం విష్ణుపురి లోని ఆమె స్వగృహానికి శనివారం సాయంత్రం వెళ్లి ఫేస్ డిటెక్షన్ జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా యూనియన్ బ్యాంక్ కాజీపేటకు అనుసంధానం చేశారు. అసోసియేషన్ తరపున సభ్యులు అందరూ అసోసియేషన్ ఆఫీసులోనే కాకుండా నడవలేని పరిస్థితిలో ఉన్నటువంటి వృద్ధుల ఇండ్లకు వెళ్లి ఉచితంగా సర్వీస్ చేస్తున్నారు. దీనికి వృద్ధులైన పెన్షనర్లు వీరి సేవలను కొనియాడుచున్నారు.

# కటూ్కరులో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



**బచ్చన్నపేట, నవంబర్ 18, మనం న్యూస్ :** జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప రెడ్డి గెలుపుకోసం కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కో ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కట్కూర్ గ్రామంలో ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. శనివారం ప్రచారంలో భాగంగా ప్రతి గడపకు తిరుగుతూ ఓటర్లతో మాట్లాడుతూ తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే నన్నారు. సపరేటు అయిన తెలంగాణను కేసీఆర్ కుటుంబ పాలనను కొనసాగిస్తూ మిగులు బడ్జెట్ లో వున్న మన రాష్ట్రాన్ని నలుగు వందలకు పైగా అప్పుల తెలంగాణంగా మార్చడానన్నారు. సంక్షేమ పథకాలు, ప్రాజెక్టుల నిర్మాణ ముసుగులో వేలకోట్లు ఆ కుటుంబం దండుకుందన్నారు. నిరుద్యోగులకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా ఉద్యోగం అనే పదాన్ని మర్చిపోయేలా నేడు చదువుకుంటున్న వారందరికీ భవిష్యత్తు కాంబడేలా చేసిందన్నారు. ఇప్పటికైనా తెలంగాణాలోని ప్రతి ఒక్కరు అలోచించి కేసీఆర్ కుటుంబ పాలనను అంతమోందించాలన్నారు. కాంగ్రెస్ పాలనలోనే నిర్థిష్ట పాలన సాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టి మేనిఫెస్టోలో సూచించిన ఆరు గ్యారంటీ పథకాలపై అందరు ఆకార్షితులవుతున్నారని మా గ్రామంలో ఎనబై శాతం ఓట్లు కాంగ్రెస్ కె వేస్తారని ధీమాగా తెలిపారు. తెలంగాణలో రాబోయేదీ కాంగ్రెస్ ప్రభుత్వం అని జనగామలో కొమ్మూరి ప్రతాప రెడ్డి గెలుపు ఖాయమని ప్రచారంలో అర్థమైతుందన్నారు. ప్రచారంలో వారితో పాటు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చింతల బాలయ్య, మాజి సర్పంచి ఎనుగుల వొజెలు, మాజి ఎస్సేంసి చైర్మన్ పుట్ట నర్సింహులు, ఎస్సేంసి చైర్మన్ చవాన్ రమేష్,పిట్టల శ్రీనివాస్ మాజి వార్డు సభ్యులు బొడ్డు నరహరి, తమ్మడీ శంకరయ్య, గొడుగు ఆంజనేయులు యూత్ కాంగ్రెస్ నాయకులు గొడుగుల సతీష్, నిడిగొండ మని చంద్ర, బొజ్జ అభి గౌడ్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు తెలిపారు.

### శివాని డిగ్రీ కళాశాల

## పారిశ్రామిక యాత్ర



**భీమారం, నవంబర్ 18, మనం న్యూస్ :** శివాని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.సురేష్ ఆధ్వర్యంలో పారిశ్రామిక సందర్శన యాత్రలో భాగంగా శనివారం ఆ కళాశాల విద్యార్థినిలు ముల్కనూరు మహిళా పాల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ టి.స్వామి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులలో పారిశ్రామిక నైపుణ్యం అభివృద్ధి చెందాలంటే పారిశ్రామిక సందర్శన యాత్ర అవసరమన్నారు. విద్యార్థినులు తమ వృత్తి విద్యలో, స్వశక్తితో ఎదిగే గుణాలను అలవర్చుకోవాలంటే ఇలాంటి యాత్రలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎన్. సంజీవ్, అధ్యాపకులు ఎం .అశోక్, జి. విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్ లు జీ. సురేందర్ రెడ్డి, వి .చంద్రమోహన్, ఎన్ .రమేష్, టి .రాజు ,ఏ. మురళీధర్, ఎస్.సంతోష్ రెడ్డి, డాక్టర్ శివకుమార్ విద్యార్థులను తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కట్టుకోవాలంటే జాగ్రత్త...

**మొదటి పేజీ తరువాయి...**శర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అబద్దాలను ఏజెండాగా పెట్టుకొని అధికారం సాగిస్తున్నారన్నారు, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అన్నాడు, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానన్నాడు, ఇల్లు లేని వారికి డబల్ రూమ్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తా అన్నాడు, ఏఒక్కటి కూడా అమలు చేయలేని అసమర్థుడు కేసీఆర్ అని అన్నారు. ఈ రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని హత్యలు అత్యాచారాల, కిడ్నాప్ లతో 35,000 మంది మహిళలు కనుమెరుగయ్యారన్నారు, రాచకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో దళిత మహిళను కొట్టి చంపారన్నారు, 30 ఏళ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకున్ని అని చెప్పుకుంటున్న కడియం శ్రీహరికి మహిళల పట్ల గౌరవం లేదన్నారు కెసిఆర్ ప్రభుత్వం పై ప్రజలకు భరోసా లేదన్నారు, మరోసారి కెసిఆర్ కు ఓటేస్తే రాష్ట్రం అప్పులపాలై దివాలా తీస్తుందన్నారు, ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి రెండు లక్షల అప్పు ఉంది అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఈనెల 30 న జరిగిన ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి గద్దదింపాలన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గారంటీలతోపాటు చదువుకునే విద్యార్థుల బాధ్యత కూడా తీసుకుంటుందని రెండు లక్షల ఉద్యోగాలను ఇస్తుందన్నారు, ఇందిరను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**కేసీఆర్ పాలన అంత అవినీతి పాలన.. హన్మంతరావు**

ఇందిరమ్మను నమ్మించి మోసం చేసాడని, రాష్ట్రములో కేసీఆర్ అవినీతి పాలన చేస్తున్నాడని అన్నారు, కాంగ్రెస్ హయాంలోనే ఎన్నో సాగునీటి ప్రాజెక్టులను చేపట్టిందని నేటికీ చెక్కుచెరలేదన్నారు. కానీ కెసిఆర్ చేపట్టిన కాళేశ్వరం రిజర్వాయర్ మేడిగడ్డ కుప్పకూలే స్థాయికి వచ్చింది అన్నారు. ప్రజాధనాన్ని వృధా చేసిన కేసీఆర్ కి బుద్ధి చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి అన్నారు. సింగపురం ఇందిర ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

### ఇందిరపై అసభ్య

## పదాలను వెనక్కి తీసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...** ఇప్పటికే మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసామని అభ్యర్థత్వాన్ని రద్దు చేయాలని ఏఐసీసీ అధికార ప్రతినిధి డోలీ శర్మ తీవ్రంగా విమర్శించారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమెతో పాటు స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర, ఏఐసీసీ నాయకులు బిపిన్ ఒరియా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 3 న ఎన్నికల ఫలితాలలో అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ఈ నియోజకవర్గంలో ఇందిర గెలవడం తథ్యమని ఇలాంటి తరుణంలో ఉప ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా, ఎంపీ గా, శాసనమండలి సభ్యునిగా గత 30 సంవత్సరాల అనుభవం కలిగిన కడియం శ్రీహరి ఒక మహిళ పైన ఓడిపోతామనే భయంతో నీచమైన మాటలు మాట్లాడుతున్నారని ఇది సరైన విధానం కాదంటూ వారు తీవ్రంగా విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, కవిత దోపిడీ దొంగల ముఠా లిక్కర్ మాఫియా, ఈ రాష్ట్రంలో నయవంచన పాలన చేస్తున్నారని ప్రజలందరూ గుర్తించారని తప్పకుండా ఈ నియోజకవర్గంలో కడియం శ్రీహరిని రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబాన్ని తరిమి కొడతారని వారన్నారు. ఒక ఫ్రీడమ్ ఫైటర్ అయిన కూతుర్ని ఇలా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అంటూ వారన్నారు ఒక మహిళా శక్తి లాగా ఇందిరా ముందుకు వెళుతున్నదని రాష్ట్రంలో అనేక అనేక మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరుగుతున్న పట్టించుకోని కేసీఆర్ ప్రవళిక ఆత్మహత్య చేసుకుంటే కనీసం పరామర్శించలేదని లిక్కర్ మాఫియా చెప్పుకుంటున్న కవితను వారి కుటుంబాన్ని తెలంగాణ ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి యువకులు మేధావులు నిరుద్యోగ యువకులు ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారని గ్రామాలలో తిరుగుతున్న సందర్భాలలో ఇందిరను హక్కున చేర్చుకొని మా ఓటు మీకే ఇస్తామంటూ చెబుతున్నారని ఇది తెలుసుకున్న కడియం శ్రీహరి నోరు జారడం సమంజసం కాదని వారన్నారు ఇటీవల పార్టీలో చేరిన జడ్పిటిసి మారపాక రవి ఎంపీటీసీ దయాకర్లపై కేసులు పెట్టి పోలీసు రాజ్యం ఏలుతున్నాడని గతంలో 400 మందిని ఎన్కౌంటర్లు చేస్తే అందులో 100 మంది దళితులు ఉన్నారని ఆ పాపాన్ని కడియం శ్రీహరి మూటగట్టుకున్నట్టు వారు తెలిపారు.మహిళలకు గ్యాస్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 500 కు గ్యాస్ సిలిండరు ను, అందజేస్తారని కాళేశ్వరం ప్రాజెక్టుకు పేరుతో లక్షల కోట్లను దిగ మింగిన కేసీఆర్ కు మింగిన డబ్బులను ఎలా తగ్గించాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత రుచి చూపిస్తామని ఆమె అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ పేరుతో ముందుకు వస్తున్నదని ఆ రాష్ట్రాలలో ఎందుకు వంట గ్యాస్ ను తక్కువ ధరలకు ఇవ్వడం లేదంటూ విడిచిపడ్డారు ఇక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రజలు తరిమికొడతారని రానున్నది కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అని ప్రజల కష్టాలు తీరే రోజులు దగ్గరలోనే ఉన్నాయంటూ ఆమె అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమృతారావు, ఆనంద్, జడ్పిటిసి మారపాక రవి, మండల పార్టీ అధ్యక్షుడు సిరీస్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, చిరంజీవి, గుర్రం యాదగిరి, ఎంపీటీసీ దయాకర్, శ్రీరాములు, జ్యోతి రెడ్డి, కోరుకొప్పుల మహేందర్, ఏలియా, మల్లేశం తోపాటు వివిధ మండలాలకు చెందిన పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు

# జోరుగా బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**-బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరిన 50 మంది పార్టీ శ్రేణులు**

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అరూరి రమేష్**



**వరంగల్ టౌన్, నవంబర్ 18, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 46 వ డివిజన్ రొట్టె బండ కి చెందిన బీజేపీ మహిళ నాయకురాలు వల్లేపు రేణుక తోపాటు 50 మంది శనివారం బీజేపీ పార్టీ నుండి అరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేసిఆర్ 2023 మానిఫెస్టో కు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అభివృద్ధి చేస్తున్నాం బిఆర్ఎస్ పార్టీని ప్రజల ఆదరిస్తారని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అరూరి రమేష్ అన్నారు. పార్టీలో చేరిన వారిలో హర్ష, స్వరూప, పద్మావతి, ఉమ, రమ్య, కుసుమ, సమ్మక్క, రజిని, పూజ, సాగర్, సంపత్, నర్సమ్మ, లత, వెంకటమ్మ, సాయి తదితరులు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోరుగా బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**హనుమకొండ రూరల్, నవంబర్ 18, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 65 వ డివిజన్ దేవన్నపేట గ్రామానికి చెందిన మాజీ దళ కమాండర్ శ్రీపతి జంపయ్య, దళ కమాండర్ పోలేపల్లి భీమయ్య, వీరితో పాటు పలు డివిజన్లకు చెందిన 50 మందికి పైగా వివిధ పార్టీల నుండి శనివారం బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. వీరికి అరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేసీఆర్ 2023 మానిఫెస్టో కో ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అభివృద్ధి చేస్తున్నాం బిఆర్ఎస్ పార్టీని ప్రజల ఆదరిస్తారని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అరూరి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని వదిలి గులాబీ కండువా కప్పుకున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రమేష్



**వర్ధన్నపేట, నవంబర్ 18, మనం న్యూస్ :** వర్ధన్నపేటలో కాంగ్రెస్ పార్టీకి గట్టిదెబ్బ తగిలింది. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకు న్న వారిని పక్కన పెట్టి కొత్తగా వస్తున్న వారికి ప్రాధాన్యం ఇస్తున్న వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు వ్యవహార శైలిపై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పాడు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు, నాగరాజు వ్యక్తిగత అనుచరుడు కొమ్ము రమేష్, పర్వతగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మూడు దేవరాజ్ గులాబీ గూటికి చేరారు. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో కు ఆకర్షితుడనై, స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పని తీరు నచ్చి తాను బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. రానున్న రెండు మూడు రోజుల్లో యూత్ కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు ఉంటాయని అన్నారు.

# జనగామ పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించిన పర్వత సతీష్‌కుమార్





**జనగామ, మనం న్యూస్ :** జనగామ చెరుకు రైతు సింబల్ ఉన్నటు వంటి అభ్యర్థి పర్వత సతీష్ కుమార్ నేడు జనగామ పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించారు ఈ రాజకీయాలను ప్రస్తుత రాజకీయాలను సమస్తము నిర్మూలించడానికి కోసం చక్కనైనటువంటి విద్యార్థి భవితకు రైతుకు సమకాలిన టువంటి అవకాశాలు జనగామ అభివృద్ధి కోసం పాటుపడాలని ఆయన కోరారు జనగామ పట్టణం జనగామ నియోజక వర్గం అభివృద్ధి కోసం నిరంతరం సేవకుని వలె మీ ముందుకు వస్తున్నటువంటి పర్వతని సతీష్ కుమార్ ను 30 వ తారీకు జరిగినటువంటి ఎన్నికలలో బలపరిచి మీ అమూల్యమైన ఓటుని చెరుకు గడ రైతు గుర్తుపాటికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టణంలోని పలు కాలనీలో విస్తృత ప్రచారం గావించారు అనంతరం వివిధ రకాల సంఘాలతో ఆయన మాట్లాడారు రానున్న రోజుల్లో బీసీల రాజ్యం రావాలని ఆకాంక్షిస్తూ బీసీ రాజ్యం కోసం అలుపెరుగని పోరాటం చేయాలని యువతను ఆయన కోరారు ఈ కార్యక్రమంలో హరిప్రసాద్ మరియు బత్తుల సిద్దేశ్వర్ ఆది సంజీవ పర్వత యాదగిరి ప్రవీణ్ ఉదయ్ కార్తీక్ నిరంజన్ పాల్గొన్నారు

# సింగపురం ఇందిర గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం

**-ఆరు గ్యారంటీలే పార్టీకి అండ**

**-నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్**



**రఘునాథపల్లి, నవంబర్ 18, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు గడపగడపకు తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను అనునిత్యం మోసం చేస్తూ కుటుంబ పాలనకు తెరలేపిన కల్వకుంట్ల కుటుంబాన్ని ఇంటికి సాగనంపాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాగానే అమలయ్యే సంక్షేమ పథకాలను, అదేవిధంగా సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు.మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ప్రతి నెల రూ. 2,500, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,రైతు భరోసా పథకం క్రింద ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ. 15,000, వ్యవసాయ కూలీలకు రూ. 12,000,వరి పంటకు రూ.500 బోనస్,గృహ జ్యోతి పథకం క్రింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ.5 లక్షలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం,యువ వికాసం క్రింద విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషన్ స్కూల్స్,చేయూత పథకం క్రింద నెలవారీ పింఛను రూ.4,000,రాజీవ్ ఆరోగ్య భీమా రూ. 10 లక్షల అందించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేసి ఇందిరమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పేర్ని ఉష రవి, మినుముల వెంకట్ రెడ్డి, గాదె మహేందర్ రెడ్డి, ఎండి ఇబ్రహీం, శ్రీనివాస్, కడారి రవి, పోశాల శ్రీనివాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండా మురళిని మర్యాదపూర్వకంగా కలిసిన వేముల మహేందర్ గౌడ్



**మొగుళ్లపల్లి, నవంబర్ 18, మనం న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ శనివారం మధ్యాహ్నం 2 గంటలకు హన్మకొండ రామ్ నగర్ లోని కొండా దంపతుల నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు అరగంట పాటు చర్చించుకున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జనగణనతో పాటు బీసీల కుల గణనను చేపట్టి. బీసీలకు న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చడంతో పాటు ఓబీసీ లకు 45 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ రూపకల్పన చేసిందని, బీసీలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేసేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తున్నందున బీసీ కులస్తులందరినీ కాంగ్రెస్ వైపు తిప్పడానికి బీసీ సంక్షేమ సంఘం కృషి చేయాలని కొండా మురళి మహేందర్ గౌడ్ ను కోరినట్లు సమాచారం. విధంగా భూపాలపల్లి నియోజకవర్గ పరిస్థితిపై పార్టీ బలబలాలను అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ విలేకరులతో మాట్లాడారు. తన అభిమాన నాయకుడు కొండా మురళిని తన స్వగృహంలో కలవడం సంతోషకరంగా ఉందన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు



**పాలకుర్తి, నవంబర్ 18, మనం న్యూస్ :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో అనారోగ్యంతో మరణించిన ముద్రకొళ్ళ పిచ్చమ్మ కుటుంబాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషా దయాకర్ రావు శనివారం పరామర్శించారు.

## కమలం పువ్వుకు ఓటు వేసి గెలిపించండి



**వర్ధన్నపేట, నవంబర్ 18, మనం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ వర్ధన్నపేట మండల కేంద్రం లోని భవాని కుంట తండా, నిలగిరి స్వామి తండా, తాళ్లకుంట తండా లో గడప గడపకు వెళ్లి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా కొండేటి శ్రీధర్ మీముందుకు వస్తున్నాడని కమలం పువ్వు గుర్తుకు ఓటేసి వారిని గెలిపించాలని కోరుతూ గడప గడపకు తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు వోటు వేయాలని కోరుతూన్నా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ కుమార్తె డాక్టర్ కొండేటి శిరీష గారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మహిళా మోర్చా గార్లపాటి మంజుల రెడ్డి,పట్టణ అధ్యక్షులు చీటూరి రాజు,3 వ వార్డు కౌన్సిలర్ కొండేటి అనిత సత్యం గారు, బూత్ అధ్యక్షులు అంగోత్ దేవేందర్, డివిజన్ కార్యదర్శి రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యా శ్రీనివాస్,కొండేటి భవాని,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేతిగుర్తుకే మనఓటు గడపగడపకు కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల నేస్తమా కాంగ్రెస్ పార్టీ



**వర్ధన్నపేట, నవంబర్ 18, మనం న్యూస్ :** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో 3వ డివిజన్లో కేఆర్ నాగరాజు అన్న ఆదేశాల మేరకు గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం లో స్థానిక ప్రజానీకనిక ఆనాడు కాంగ్రెస్ పార్టీ హయాంలో అధికరంలో ఉన్నప్పుడు దళిత గిరిజన బడుగుబలహీన వర్గాలకు సంక్షమా పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే చెందుతుంది గ్రామ ప్రజానీకానికి తెలియజేసినది వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు హైరాబాద్ లో సోనియాగాంధీ ప్రకాటించిన ఆరు గ్యారంటీ లను గడపగడపకు తిరుగుతూ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎర్ర ప్రేమిరాజ్ ఐత సుధాకర్ కొండేటి బాలకృష్ణ కొండేటి సుధాకర్ పాల్గొన్నారు.

## ములుగు పస్రాలో సీతక్కతో కలిసి ప్రచారం చేసిన భవానీ రెడ్డి



**ములుగు, నవంబర్ 18, మనం న్యూస్ :** ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్ధి ధనసరి అనసూర్య (సీతక్క) తో కలిసి టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ మరికంటి భవానీ రెడ్డి శనివారం పస్రా లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డ పుట్ట మధును మంథని ఎమ్మెల్యేగా గెలిపించాలే

**-ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బహుజనలంతా ఏకం కావాలి**
**-మంథని గడ్డపై బీసీ జెండా ఎగరేయాలి**
**-విజ్ఞతతో ఆలోచించి ఎన్నికల్లో ఓటు వేయాలి**
**-బహుజన సేన రాష్ట్ర నాయకులు వాసు కె యాదవ్ బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్లివెల్లి శంకర్**



**మల్హార్, నవంబర్ 18, మనం న్యూస్ :** పార్టీలకతీతంగా బహుజనులు అందరూ ఏకమై మంథనిలో బీసీ బిడ్డ పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు కె యాదవ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లివెల్లి శంకర్ కోరారు. శనివారం వారు మండలంలోని బీసీ సంఘం నాయకులతో కలిసి కొయ్యూరు ప్రెస్క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వాసు కె యాదవ్ నల్లవెల్లి శంకర్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో 95 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ బహుజన వర్గాల ప్రజలు ఉన్నప్పటికీ రాజ్యాధికారం మాత్రం మంథని ఎమ్మెల్యే పదవి అనేక ఏండ్లుగా అగ్రవర్ణాలు చేతుల్లోనే ఉందన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యే గా బీసీలకు అవకాశం రావడమే అరుదుగా ఉన్న ప్రస్తుత తరుణంలో ముఖ్యమంత్రి కెసిఆర్ మంథనిలో బీసీ బిడ్డ పుట్ట మధుకు మరోసారి మంథని ఎమ్మెల్యే అవకాశం ఇచ్చారని వారు గుర్తు చేశారు. మంథని నియోజకవర్గంలో 95 శాతం ఉన్న బహుజనులు ఏకమై ఈ ఎన్నికల్లో బీసీ బిడ్డ పుట్ట మధూకర్ ను మంథని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ ఇందారపు మల్లయ్య, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఇజ్జగిరి సాకేత్ జాతీయ బీసీ సంఘం ఇన్చార్జ్ విజయగిరి సమ్మయ్య మల్హార్ మండల్ బీసీ సంఘం సీనియర్ నాయకులు అనిపెద్ది రాంబాబు చారి చంద్రమౌళి గౌడ్ కేశవ్ చారి తిరుపతి విజయగిరి రాజు కోడారి బాపు బ్రహ్మచారి పూసల రవి మధు వేల్పుల రవి ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలతో ధరలు పెరిగాయి

**పాలకుర్తి, నవంబర్18, మనం న్యూస్ :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలతో ధరలు పెరిగాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం కార్యకర్తల సమావేశానికి సిపిఎం మండల నాయకులు సోమసత్యం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు బలవంతంగా రుద్దే ప్రయత్నం చేసిందని. కార్మిక చట్టాల రద్దు దేశ చరిత్రలో ఎప్పుడు లేని స్థాయిలో నిరుద్యోగం. మహిళల మీద దాడులు. కుల దురహంకర దాడులు పెరిగాయని. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మాట నిలబెట్టుకోకపోగా ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టిందన్నారు. అదాని. అంబానీ లాంటి బడా పెట్టు దారుల కోసం దేశ ప్రజల ప్రయోజనాలు పనంగా పెడుతుందని. ప్రజాస్వామ్యం లౌకిక విలువలు. సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ మౌలిక సూత్రాల మీద దాడి చేస్తూ. సాంస్కృతిక వైవిధ్యనే ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తుందని. మతాన్ని రాజకీయ ప్రయోజనం కోసం వాడుకుంటున్నారన్నారు. సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రజల మధ్య మతపరమైన విభజన సృష్టిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బణాలవెంకన్న, ఐలయ్య, ప్రవీణ్, సోమ నర్సయ్య, బిక్షపతి,యాకమ్మ, లక్ష్మి, శోభ, మాధవి, రేణుక, లావణ్య, కోంరమ్మ, సోమక్క, మంజుల, శోభ,ఎల్లయ్య, దుర్గయ్య, సోమయ్య, ప్రశాంత్, మధుసూదన్, మల్లయ్య, బిక్షం, వెంకటమ్మ, ఇద్దమ్మా తదితరులు పాల్గొన్నారు.



# కడియం శ్రీహరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మారేపల్లి ప్రసాద్**

**స్టేషన్ ఘనపూర్, నవంబరు 18, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కడియం శ్రీహరి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అందుకు ప్రతి కార్యకర్త యువకుడు మహిళ పనిచేయాల్సిన అవసరం ఉందని నియోజకవర్గ అధ్యక్షుడు అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనపూర్ నియోజకవర్గ యూత్ అద్యక్షులు మారపల్లి ప్రసాద్ అధ్వర్యంలో 20 వ తేదీ జరగబోయే ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గ కేంద్రంలో వున్నటువంటి 7 మండలాల యూత్ కమిటీలు గ్రామ కమిటీలు కుల సంఘాల నాయకులు సభను విజయవంతం చేయవలసిందిగా కోర్రారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గానికి ఒక ప్రాధాన్యత ఉన్నదని ఉప ముఖ్యమంత్రిగా చేసిన కడియం శ్రీహరి శాసనమండలిగా ఈ నియోజకవర్గంలో ఎన్ని కార్యక్రమాలు చేశారని ఎంతోమందికి ఆయన నిధుల నుండి సిసి రోడ్లు మరియు అదనపు ప్రహరికోడలు వివిధ కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్లో మహిళా సంఘాలకు అందజేశారని రానున్న రోజులలో కూడా గ్రామాలలో అభివృద్ధి చేసేందుకు ఆయన వంతు కృషి ఉంటుందని తప్పకుండా ఆయనను గెలిపించాల్సిన అవసరం భారత రాష్ట్ర సమితి ప్రతి కార్యకర్తకు ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల యూత్ అద్యక్షులు గుండె మల్లేష్. కడియం యువసేన మండల అధ్యక్షులు జీడి ప్రసాద్ కడియం యువసేన మండల ప్రధాన కార్యదర్శి సంపత్ రాజ్. బి.ఆర్.ఎస్ మండల యువజన నాయకులు గాదె రాజు.ఒగ్గు రాజు.ఎండీ అన్వర్. మునిగేల మహేష్. గోనెల శ్రావణ్. నక్క ప్రవీణ్.మాతంగిఅశోక్. ఇల్లందుల విజయ్.కొలిపాక వేణు.నీరటి రత్నాకర్.రాజు. పొన్నగంటి సుదీర్ కిట్టు.సురేష్. భారత్.కుమార్ తదితర యువ నాయకులు పాల్గొన్నారు .



# కడియం శ్రీహరి గెలుపు కోసం కూతుర్లు కావ్య, రమ్య ప్రచారం

**-మా నాన్నను గెలిపిస్తే మరింత అభివృద్ధి**
**-గన్‌పూర్‌లో ఇంటింటా ప్రచారం**

**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 18, మనం న్యూస్ :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి స్టేషన్ ఘన్పూర్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోసం ఇద్దరు కూతుర్లు కావ్య. రమ్య ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి మా నాన్నకు ఓటు వేయండి అభివృద్ధి చేస్తారు ఆదరించండి అంటూ అందరినీ పలకరింపులతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో గత 30 సంవత్సరాలుగా గ్రామాల అభివృద్ధికి కృషి చేశాడని నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల అవసరాల కోసం వారి కుటుంబాల అవసరాల కోసం పనిచేశాడే తప్ప ఈరోజు కూడా స్టేషన్ ఘనపూర్ ప్రజలను మర్చిపోలేదని ఆమె అన్నారు. రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘనపురం మా నాన్న ఎప్పుడు మర్చిపోడని ఉపముఖ్యమంత్రి మంత్రి ఎమ్మెల్యే శాసనమండలి. సభ్యునిగా పనిచేసినప్పటికీ ఏ ఒక్కరోజు కూడా ఈ నియోజకవర్గాన్ని మర్చిపోలేదని ఇప్పటికీ ఆయన అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు టికెట్ ఇచ్చి ఇక్కడికి పంపించాడని మీరందరూ ఆదరించి గెలిపిస్తే మరొక్కసారి అసెంబ్లీకి వెళ్లి ఈ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాడని అందుకు చేతులెత్తి మొక్కుతున్నానంటూ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బూర్ల లతా శంకర్. గుర్రం రాజు తోట సత్యం పార్శి కృష్ణారావు మాజీ సర్పంచ్ శ్రీనివాస్. మాజీ ఎంపిటిసి గుర్రం పాతి కుమార్ తెల్లాకుల రామకృష్ణ బూర్లరాజు .గుర్రం శ్రీనివాస్ రాజశేఖర్ ఉమాశంకర్ సరిత. రాజు వెంకటేశ్వర్లు. రంగన్న వెంకటయ్య. లతోపాటు శివునిపల్లి భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకులు మహిళా నాయకులు పార్టీవివిధ అనుబంధ సంఘ నాయకులు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ధర్మారెడ్డి పాలనలో పరకాలలో అధర్మం నాలుగు పాదాల మీద నడుస్తుంది

**-కాంట్రాక్టర్‌గా అవతారమెత్తి ప్రజాధనాన్ని దోచుకుంటున్నాడు**
**-ధర్మారెడ్డికి దళితులు, గిరిజనులు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అంటే చులకన భావం**
**-దళిత, గిరిజన అధికారులు పని చేయరాని దద్దమ్మలు అని మాట్లాడిన విషయం మనందరికీ గుర్తు లేదా ?**
**-మన జాతిని, మన బిడ్డలను అవమానించిన ధర్మారెడ్డికి మళ్లీ ఓటేద్దామా ?**
**-తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మీ పిల్లలకు ఉద్యోగాలు వచ్చాయా ?**
**-ఎన్నికల ప్రచార యాత్రలో రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**హనుమకొండ ఆత్మకూరు, నవంబరఎ 18, మనం న్యూస్ :** కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచార యాత్రకు ప్రజల నుంచి బ్రహ్మాండమైన స్పందన వస్తోంది. ఆత్మకూరు మండలం మల్లక్కపేట, కొత్తగట్టు, గుడెప్పాడు, చౌల్లపల్లి మీదుగా ప్రచార యాత్ర సాగింది. రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ చల్లా ధర్మారెడ్డికి దళితులు బడుగు బలహీన వర్గాలంటే చులకన భావం ఉందని, ఎస్సీ, ఎస్టీ లు దద్దమ్మలు అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పుడు దళిత, గిరిజన సంఘాలన్నీ ధర్నాలు, రాస్తారోకోలు నిరసన కార్యక్రమాలు చేసిన విషయాన్ని మర్చిపోదామా అని అడిగారు. పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న దళిత, గిరిజన అవ్వలు, అక్కలు, సోదరులు ఆలోచించాలని కోరారు. అయోధ్యలో రామ మందిరం నిర్మిస్తుంటే రాముడు, సీతాదేవి ఆంజనేయస్వామి అంటే అభిమానం ఉన్న భక్తులు విరాళాలు ఇచ్చారు. దాన్ని కూడా ధర్మారెడ్డి వివాదం చేశాడని మండిపడ్డారు. రామమందిర నిర్మాణానికి సేకరించిన విరాళాలకు లెక్కలు చెప్పాలని డిమాండ్ చేసిన దుర్మార్గుడు ధర్మారెడ్డి అన్నారు. విరాళాలను హిందూ సంఘాలు దోచుకుంటున్నాయని మాట్లాడిన నీతిలేని మనిషి ధర్మారెడ్డి అంటూ వ్యాఖ్యానించారు. ఇలాంటి పద్ధతి, పాడు లేని వ్యక్తికి ఓటేస్తారా ఒకసారి ఆలోచించమని విజ్ఞప్తి చేశారు. ఓట్లకు డబ్బులు పంచి మద్యం తాగించి గెలవాలని ధర్మారెడ్డి అనుకుంటున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలే తప్ప, కెసిఆర్ ప్రభుత్వంలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ సక్రమంగా జరగలేదని విమర్శించారు. నిరుద్యోగులంతా రోడ్డున పడ్డారని పిల్లల భవిష్యత్తు ఆగమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాత్కాలిక ప్రలోభాలకు లొంగిపోయి మీ పిల్లల భవిష్యత్తును ఆగం చేసుకుంటారా అని ప్రశ్నించారు. ఉన్న ఉద్యోగులకైనా నెల నెల సరిగ్గా జీతాలు వస్తున్నాయా అని అడిగారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాక, ఉద్యోగులకు సమయానికి జీతాలు రాక గోస పడుతుంటే మళ్ళీ కేసీఆర్ కు ఓటు వేస్తారా ప్రజలారా ఆలోచించండి అన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు.

# కాంగ్రెస్, బిఎస్పి పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో చేరిక

**గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన పెద్ది**



**చెన్నారావుపేట, నవంబర్ 18, మనం న్యూస్ :** కాంగ్రెస్, బిఎస్పి పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మండలంలోని శంకరం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భూక్య భాస్కర్, భూక్య విజయ్ కుమార్, భూక్య వాసు, భూక్య రాజేందర్, భూక్య రాకేష్, భూక్య సుమన్, తేజవతు శ్రీను, జాతోతు ప్రశాంత్, జర్పుల మోహన్, జాటోతు రాజ్ కుమార్, అజ్మీర రాజ్ కుమార్, బిఎస్పి పార్టీ నుండి జర్పుల లింగన్న (బిఎస్పి గ్రామ పార్టీ అధ్యక్షులు), జర్పుల బాలు, అజ్మీర బుల్లు, అజ్మీర నాక, అజ్మీర నాగన్న, అజ్మీర నగేష్, అజ్మీర వెంకన్న, అజ్మీర వెంకటేష్, భానోత్ మోహన్, బానోతు శోభన్, బానోతు సంతోష్, బానోత్ రవి, నునావతు సుధాకర్, భూక్యా రమేష్, తెజావతు అన్వేష్, భూక్య అనిల్ (శంకర్), భూక్య నవీన్, భూక్య రాంచందర్, భూక్య పంతు, భూక్యా విజేందర్ లు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దారావతు శ్రీనివాస్, సీనియర్ నాయకులు భూక్య శ్రీనివాస్, భూక్య అనిల్ కుమార్, గుగులోతు దస్రు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాయిని రాజేందర్ రెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలిపిన వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు



**హనుమకొండ, నవంబర్ 18, మనం న్యూస్ :** వికలాంగుల సమస్యలను కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చినందుకు నాయిని రాజేందర్ రెడ్డి కి వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. హనుమకొండ లోని విశాల్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షులు బోట్ల సురేష్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగుల పెన్షన్ రూ 4000 నుండి రూ 6000, బ్యాక్ లాగ్ ఉద్యోగాలు, 2016 వికలాంగుల చట్టం పకడ్బందీగా అమలు, వికలాంగులకు బస్సు ఫ్రీ, మరిన్ని అంశాలు చేర్చినందుకు వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు ధన్యావాదాలు తెలిపి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ కీర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరి సతీమణి ఇంటింటా ప్రచారం



**బచ్చన్నపేట, నవంబర్ 18, మనం న్యూస్ :** శనివారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సతీమణి అరుణ రెడ్డి చౌరస్తా నుండి దాదాపు మూడు, నాలుగు వార్డులు ఇంటింటికి గడపగడపకు లోకల్ కాంగ్రెస్ నాయకులు, మహిళలతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు ఉచిత పథకాలు మహిళలకు, యువతి యువతులకు, వృద్ధులకు ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పథకాలను తెలియజేయడం చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు మహాత్మ, నల్లగొని పుష్ప బాలకృష్ణ ఎంపీటీసీ మండల కన్వీనర్ అలువాల రాధా ఎల్లయ్య మరియు మహిళా మండలి అధ్యక్షురాలు వేణు వందన, బచ్చన్నపేట టౌన్ వైస్ ప్రెసిడెంట్ అల్వాల రమేష్ మండల కోశాధికారి దేవరకొండ రమేష్, ఫస్ట్ వార్డ్ మెంబర్ గోలి బుచ్చిరాజు, ఎండి గౌస్, దిడిగే రమేష్, రాగీరు సత్యనారాయణ,కవ్వం రాజిరెడ్డి, కంటెం కరుణాకర్, రామ్మోహన్ రెడ్డి, మోహిన్ రెడ్డి, సందెల రాములు, మిలాపురం సిద్ధులు, గంధమాల కిష్టయ్య, అవధూత శ్రీనివాస్, గంధమాల జంపయ్య, బావండ్ల పెల్లి అంజయ్య, పంది పెల్లి నర్సిరెడ్డి మరియు సీనియర్ నాయకులు, మహిళల అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందన్నారు

## ములుగు పస్రాలో సీతక్కతో కలిసి ప్రచారం చేసిన భవానీ రెడ్డి



**ములుగు, నవంబర్ 18, మనం న్యూస్ :** ములుగు నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ధనసరి అనసూర్య (సీతక్క) తో కలిసి టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ మరికంటి భవానీ రెడ్డి శనివారం పస్రా లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# చిల్పూర్ మండల కేంద్రంలో గడపగడపకు బిఆర్ఎస్ ప్రచారం



**చిల్పూర్, నవంబరు 18, మనం న్యూస్ :** చిల్పూర్ మండల కేంద్రంలో ఎంపీపీ బొమ్మశెట్టి సరిత బాలరాజు ఆధ్వర్యంలో శనివారం గడపగడపకు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 20 న జరగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని చిల్పూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని చిన్నపిల్లల గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేపట్టారు. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు చిల్పూర్ మండల కేంద్రంలో పాటు చిన్న పెండ్యాల, రాజవరం, మల్కాపూర్, తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ సభను విజయవంతం చేయాలని, సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. అనంతరం ఎంపీపీ సరితా బాలరాజు మాట్లాడుతూ ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగాలని బూతు కమిటీల కన్వీనర్లకు ఎంపీపీ సూచించారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈనెల 20 న నియోజకవర్గ కేంద్రంలో జరగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాద సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నం కుమార్, ఎంపీటీసీ తాళ్లపల్లి ఉమా సమ్మయ్య, తాళ్లపల్లి ఎర్రోళ్ల రాజకుమార్, బాలమల్లు సారయ్య, తాళ్లపల్లి సమ్మయ్య, పెరెట్ల రాజకుమార్, గజ్జల దామోదర్, పేరాల గట్టయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లా వస్తే పరేషాన్...

**- ఆలోచించకపోతే ఆగమైతం**
**- సోనియమ్మ రుణం తీర్చుకుందాం**
**- తెలంగాణ వచ్చాక జనగామను లూటీ చేశారు**
**- కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి**



**జనగామ, నవంబర్ 18, మనం ప్రతినిధి :** ప్రత్యేక రాష్ట్ర పోరులో నేలకొరిగిన అమరుల త్యాగం చూడలేక సోనియాగాంధీ తెలంగాణ ఇస్తే 10 సంవత్సరాలలో నియోజకవర్గాలు మొత్తం లూటి చేసి మరో మారు జనగామ నియోజకవర్గానికి అవినీతి పల్లాను తెచ్చి ప్రజలను పరేషాన్ చేసేందుకు సిద్ధమవుతున్నారని జాగ్రత్తగా ఉండకపోతే మరింత నష్టపోవాల్సిన అవసరం ఏర్పడుతుందని జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ మండలం చౌడారం, మరిగడి ,పెద్ద తండా ,టాక్యా తండా,అడవి కేశపురం గ్రామాలలో గడపగడపకి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజక వర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలు అనేక కష్టాలు చూశారని, కాంగ్రెస్ పార్టీ అధికారం లో కి వచ్చాకా సుఖసంతోషాలతో ఉండే విధంగా 6 గ్యారంటీ పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు. నియోజకవర్గానికి ఎలాంటి సంబంధం లేని పల్లా వల్ల అయ్యేది ఏమి లేదని, పదవి లో ఉన్నా లేకున్నా మీ మధ్యే ఉంటూ ప్రజల కష్టసుఖాలను చూస్తున్న నాకే ఎలాంటి అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందని తెలిపారు. ఈనెల 30 న జరిగే ఎన్నికలలో సీరియల్ నెంబరు మూడవ నెంబర్ కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వల నరసింగరావు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్ రెడ్డి నిర్మల, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణస్వామి, ఎంపిటిసిలు మెరుగు బాలరాజు గౌడ్, సలేంద్ర మహేశ్వరి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి దూడల సిద్దయ్య గౌడ్, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, లింగాల నర్సిరెడ్డి , వడ్లకొండ పిఏసీఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి ,శ్రీనివాస్, కట్ట కృష్ణ, బన్సీ లాల్, శివరాత్రి కుమార్, యాసారపు పరశురాములు, సహదేవ్, ఈశ్వర్, ప్రకాష్ యాదవ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు. మరిగడి గ్రామ నాయకులు కూరాకుల నాగరాజు ఉప సర్పంచ్ కర్ర పరశురాములు, చామకూర చిరంజీవి, కూరాకుల కనకయ్య, మాజీ ఉపసర్పంచ్ చామకూర శ్రీహరి, మాజి ఉపసర్పంచ్ గుర్రం నరసయ్య, కూరాకుల ఐలయ్య,వార్డ్ మెంబర్లు యాదమ్మ, నాగారం శివ, గణేశ్ , మకర సురేష్, బాల్నే రాజు, సాంబరాజు, రవి తదితరులు పాల్గొన్నారు. అడవికేషవపురం నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు సోమ్లా నాయక్, మాజీ సర్పంచ్ తొట్టె అరుణ నరేందర్,సిద్దారెడ్డి, యూత్ అధ్యక్షుడు నిఖిల్,విజేందర్ రెడ్డి లింగా రెడ్డి, తుకారం ,బిక్కు,చిర్రా జనార్ధన్, యాట కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో కాళీ అవుతున్న బిఆర్ఎస్, కారు



**పాలకుర్తి, నవంబర్ 18, మనం న్యూస్ :** రాయపర్తి మండలంలోని రంగన్న గూడెం గ్రామంకు చెందిన బిఆర్ఎస్ వార్డ్ మెంబర్ జనంపటి సారమ్మ, పోగులకొండ రజిత, యాకయ్య, సంపత్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీలోకి 100 కుటుంబాలు, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశ్వస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి అమరులై వారి కుటుంబాలకు అన్యాయం జరిగిందని, వారి కుటుంబాలకు న్యాయం చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి నష్టపోయిన వారు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకున్నట్లు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీల్లో సర్పంచ్లు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

**-యువనేత ఇంద్రనీల్ ఆధ్వర్యంలో చేరిన 500 మంది యువకులు**



**భీమదేవరపల్లి, నవంబర్ 18, మనం న్యూస్ :** బిఆర్ఎస్ యువనేత, రాష్ట్ర నాయకులు ఇంద్రనీల్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండల వివిధ గ్రామాల నుండి 500 యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఇంద్రనీల్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ తెలంగాణలో కేసిఆర్ నాయకత్వం లోని బిఆర్ఎస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, 2023 బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో అంశాలకు ఆకర్షితులమై అలాగే రెండు పర్యాయాలు హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని తాగునీరు, సాగునీరు, విద్యా వైద్య రంగాలలో గణనీయంగా అభివృద్ధి చేశారని, గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసారని మూడోసారి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయనకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, జడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీపీ అనిత రమేష్, ఎంపీటీసీలు అప్పని పద్మ, బొల్లంపల్లి రమేష్, ముల్కనూర్ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, గుడికందుల రాజు, నవాబ్ పాషా, శనిగరం సదానందం, గుడి కందుల పూర్ణచందర్ మొదలవారు ఉన్నారు

(ఫోటో 18 వరంగల్ 16)

## బిఆర్ఎస్ లో చేరిన వైయస్సార్ పార్టీ జిల్లా కార్యదర్శి



**పాలకుర్తి నవంబర్ 18, మనం న్యూస్ :** దేవరపుల మండలంలోని మన్ పహాడ్ గ్రామానికి చెందిన వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి శనివారం తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు సహకరించిన వారందరిని కంటికి రెప్పల కాపాడుకుంటానని తెలిపారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి కనబడుటలేదు



**పర్వతగిరి, నవంబర్ 18, మనం న్యూస్ :** ఈ ఫోటోలోని వ్యక్తి మతిస్థిమితం సరిగా లేక మహిళా తప్పి పోయిందని కనపడితే సమాచారం ఇవ్వాలని పర్వతగిరి ఎస్సై ఇ .వీరభద్ర రావు శనివారము ఒక ప్రకటనలో కోరారు. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం పర్వతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ముడేత్తుల తండా గ్రామానికి చెందిన ఒక మతిస్థిమితం లేని అమ్మాయి జటోత్ శిరీష (16) శుక్రవారము మధ్యాహ్నం నుండి కనిపించడం లేదని ఇటీవలనే గుండు చేయించుకుని ఉందని, తల వెనుక వైపు కొన్ని పాత గాయాలు ఉన్నవి, మెడలో ఒకటి ఎరుపు, ఇంకోటి నలుపు దారాలు ఉన్నాయి, అమ్మాయి మాట్లాడలేదు. బ్లూ చుడీదార్,బ్లాక్ పాయింట్ ధరించి వున్న ట్లుపై లక్షణాలు గల అమ్మాయి కనిపించినట్లు ఉంటే పర్వతగిరి ఎస్సై 8712 685242, పోలీసు స్టేషన్ 8712685028 నంబర్స్ లో సంప్రదించాలన్నారు.

## కార్తీక మాస ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




**పాలకుర్తి, నవంబర్ 18, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 26 న కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని గిరిప్రదక్షిణ, లక్ష దీపోత్సవం, అఖండ జ్యోతి దర్శనం, కార్తీక మాస ఉత్సవాల వాల్పోస్టర్లను శనివారం జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ భాగ్యలక్ష్మీ ప్రసన్న, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు



**పర్వతగిరి, నవంబర్ 18, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని విస్డమ్ పాఠశాలలో స్వయం పరిపాలన వేడుకలు విద్యార్థుల ఆనందోత్సవాలు, కోలాహాల మధ్య ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు పర్వతగిరి లయన్స్ క్లబ్ శాఖ చైర్మన్ చిదురాల వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు, మేనేజ్మెంట్ స్కిల్స్ చాలా ముఖ్యమని,అవి పెరగడానికి పాఠశాలలో స్వయం పరిపాలన కార్యక్రమాలు చేయడం విద్యార్థులకు ఎంతో మేలు కలిగిస్తుందని,చదువు అంటే ఒక పుస్తకాలు పట్టుకొని చదవడమే కాదు,ఎక్స్ ట్రా ఆక్టివిటీస్, ఎక్స్ ట్రా ఆర్డినరీ నైపుణ్యాలు పెంచుకోవడమే నిజమైన విద్య అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. తదనంతరం పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థులలో చదువుతోపాటు, నైపుణ్యాలు పెంచుకోవడం కొరకు ప్రతి సంవత్సరం పాఠశాలలో వివిధ రకాలైన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతున్నామని అన్నారు.దాదాపు 40 మంది విద్యార్థిని విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి వాళ్ళ తోటి చిన్నారులకు పాఠ్యాంశాలను బోధించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్లు సుధాకర్, శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మెమెంటోలు ప్రధానం చేశారు.

## బియ్యం గింజతో వరల్డ్ కప్





**చెన్నారావుపేట, నవంబర్ 18, మనం న్యూస్ :** బియ్యం గింజతో మండలంలోని ఎల్లయ్య గూడెం గ్రామానికి చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత కొదంరంపాక జగదీశ్వర్ వరల్డ్ కప్ ను తయారు చేశాడు. నేడు ఆదివారం అహ్మదాబాద్ లో క్రికెట్ వరల్డ్ కప్ ఉన్నందున బియ్యం గింజతో వరల్డ్ కప్ ను తయారు చేసినట్లు ఆయన తెలిపారు. బియ్యం గింజతో వరల్డ్ కప్ ను తయారు చేయడంతో అతని ప్రతిభను చూసి పలువురు అభినందించారు.

# రాహుల్ గాంధీ రోడ్ షో అట్టర్ ఫ్లాప్ : పెద్ది



**నర్సంపేట, నవంబర్ 18, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ రోడ్ షో అట్టర్ ఫ్లాప్ షో అని ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ రోడ్ షో లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గుర్తించి మాట్లాడకపోవడం పట్ల నేను చేసిన అభివృద్ధే కారణమని భావిస్తునాని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో క్షీణించిందని, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు వస్తే పట్టుమని పదివేల మంది కూడ రాలేదన్నారు. రాహుల్ గాంధీ మేనిఫెస్టో మాత్రమే చదివి వెళ్లాడని, మెనిఫెస్టోను ఎల్ కెజీ, యూకేజీ పిల్లలు కూడ చదువుతారని తెలియజేశారు.. నర్సంపేటలో నేను చేసిన పనుల్లో మిగిలిన పనుల గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నిస్తునానని, కాంగ్రెస్ వారికి జెండా తప్పా ఎజెండా లేదన్నారు. నర్సంపేటకు టూరిస్టులు వద్దు ప్రజల సమస్యలు తీర్చేవారు కావాలన్నారు. అవకాశం ఇవ్వమని అడుగుతున్నారని నియోజక వర్గ ప్రజలకు భరోసా కల్పించే నాయకుడు కావాలని, నర్సంపేటకు దీపావళి రోజున ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చి మీ నియోజకవర్గానికి ఏం పనులు కావాలని అడిగారన్నారు. మేము అడిగిన అభివృద్ధి పనులన్నింటికీ మంజూరు చేయిస్తానని మాటిచ్చారని, విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని నిత్యం ప్రజల సమక్షంలో కష్టసుఖాల్లో ఉండే నేను కావాల... లేక టూరిస్టులు కావాల... ప్రజలు ఆలోచించి మరోమారు నన్ను గెలిపించాలని కోరుచున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు

# విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలి

**-రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకులు ఉపేందర్**



**నర్మెట్ట, నవంబర్ 18, మనం న్యూస్ :** విద్యార్థుల విద్యాసాధన దిశగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమిష్టి కృషితోవారి సమగ్ర సర్వతో ముఖాభి వృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకులు ఉపేందర్ తెలిపారు. పేరెంట్స్ టీచర్ మీటింగ్ సందర్భంగా స్థానిక మోడల్ స్కూల్ లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు తల్లిదండ్రులు పిల్లలకు ఇంటి వద్ద స్వేచ్ఛాయుత భద్రత వాతావరణం కలిగించడంతోపాటు వారి నడిగడికను గమనిస్తూ తగు సూచనలు చేయాలని తెలిపారు చిత్రలేఖనంలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న పదవ తరగతి విద్యార్థి బై రోజు జాహ్నవి తో పాటు ప్రోత్సాహ మందిస్తున్న తండ్రి ఉపేందర్ ను ఉపాధ్యాయ బృందం ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో సెక్టోరియల్ అధికారులు నరసిం హారావు రమేష్ పాఠశాల ప్రిన్సిపాల్ ఈ శరత్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేముల సదానందం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కారు కేసీఆర్ గులాబీ సర్కారును ఎవరు ఆపలేరు

**- అభివృద్ధి చేసి ఓట్లు అడుగుతున్నాం మరి కాంగ్రెస్ బీజేపీ ఎం చేశారని ఓట్లు అడుగుతారు**

**- బీజేపీ కాంగ్రెస్ నమ్మితే అభివృద్ధి ఆగిపోతుంది**

**- తెలంగాణ కోసం పరాయి పాలకులతో పోరాడాం**

**- మన నియోజకవర్గ అభివృద్ధి కోసం పరాయి నాయకుల భరతం పడుదాం**

**-ఎమ్మెల్యే,బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్**



**వరంగల్, నవంబర్ 18, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ 33వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు స్థానిక కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ ఆధ్వర్యంలో డివిజన్ ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే నరేందర్ కు ఘన స్వాగతం పలికారు. తమకు అందుబాటులో ఉండి తమ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే నరేందర్ కు డివిజన్ ప్రజలు నీరాజనం పట్టారు. డప్పు చప్పులతో పూలు చల్లుతూ ఎమ్మెల్యే వెంట కదిలారు. ఎస్ఆర్ఆర్ తోట నుండి మొదలై సిఆర్ నగర్, 60 ఫీట్స్ రోడ్, శాంతి నగర్, పెరుకవాడ లో ప్రచారం సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని గత పాలకులు విస్మరిస్తే నేను పసిపిల్లాడిలా నియోజకవర్గాన్ని ఒక్కొక్క అడుగు వేస్తూ అభివృద్ధి చేశాను గత ఎమ్మెల్యే ఇక్కడ గెలిచిన తర్వాత తన సొంత లాభం కోసం ప్రజలను ఓట్లుగా వాడుకున్నారు తప్ప వారి అభివృద్ధికి సంక్షేమానికి ఏమాత్రం సహకరించలేదు అభివృద్ధికి కేరాఫ్ గా వరంగల్ తూర్పు నియోజకవర్గం 4,100 కోట్లతో నియోజకవర్గాన్ని అద్భుతంగా మార్చిన ఘనత నాది. నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రంగా మార్చి నూతన కలెక్టరేట్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ రింగ్ రోడ్ వరద ముంపుకు గురి కాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ 24 అంతస్తుల హస్పటల్ వాడ వాడనా సిసి రోడ్లు, ప్రతి కమ్యూనిటీకి ఆత్మగౌరవ భవనం ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ప్రజల ఆపతి సంపతిలో నేను అండగా ఉన్న ఈ ప్రాంత బిడ్డగా మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉన్నా మీ సంక్షేమానికి అభివృద్ధికి సహకరించా. మరో మారు ఆశీర్వదించండి మరింత గొప్పగా అభివృద్ధి చేసి చూపిస్తా, మన నిరుపేదలను ఆదుకోవడానికి కేసీఆర్ ఎన్నికల అనంతరం 400 వందలకే గ్యాస్ సిలిండర్, 18 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు సౌభాగ్యాలక్ష్మి నెలకు 3 వేల భృతి, ముసలవ్వలకు ఆసరా 2 వేల నుండి 5 వేలకు పెంపు, వికలాంగులకు 4 వేల నుండి 6 వేలకు పెంపు, రైతు బంధు సహాయం 16 వేలు, ఆరోగ్యశ్రీ ద్వారా 15 లక్షల వరకు వైద్యం చేసుకునే వెసులుబాటు, ప్రతి ఒక్కరికి 5 లక్షల బీమా సదుపాయం, ప్రతి ఇంటికి సన్న బియ్యం అందిస్తున్నారు, వచ్చేది కారు కేసీఆర్ బిఆర్ఎస్ సర్కారే కారు గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించండన్నారు. కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ తోపాటు 32 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, 34 వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, డివిజన్ ఎన్నికల ఇంచార్జ్ వద్దే కోటేశ్వర్, డివిజన్ అధ్యక్షులు మిరిపెల్లి వినయ్, యూత్ ప్రెసిడెంట్ ధర్మేంద్ర, ప్రధాన కార్యదర్శి గడ్డం రాజు, పద్మ పాల్గొన్నారు.

# ఈవీఎంల రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**-జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**-ఎన్నికల సాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్ సమక్షంలో నిర్వహణ**



**ములుగు, నవంబర్ 18, మనం న్యూస్ :** రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం ల రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్ ఎల్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్స్ ల రెండవ ర్యాండమైజేషన్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ అంకిత్ తో కలసి నిర్వహించడం జరిగింది. మన జిల్లాలో మొత్తం బ్యాలెట్ యూనిట్ 378 కంట్రోల్ యూనిట్ 378, వివి ప్యాట్స్ 424 పారదర్శకంగా ఎన్ఐసి హైదరాబాద్ రూపొందించిన సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్ లో జిల్లా లోని ములుగు నియోజక వర్గంనకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈవీఎం) రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయభాస్కర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది, ఈడిఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక



**చెన్నారావుపేట, నవంబర్ 18, మనం న్యూస్ :** మండలంలోని ఎల్లయగూడెం గ్రామానికి చెందిన 8 కుటుంబాలు బిఆర్ఎస్ కి రాజీనామా చేసి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జినుకుల కనకమల్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ లో చేరిన వారిలో నర్సింహచారి, కర్రె రాజ్ కుమార్, ఐలుమల్లు, బిక్షపతి, మంద ఎల్లయ్య, జక్క వీరస్వామి, కర్రె అశోక్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారికి నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు.

# అలా వచ్చారు... ఇలా వెళ్లారు...!

**చెన్నారావుపేట, నవంబర్ 18, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బాదావత్ విజేందర్ అధ్యక్షతన శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. 11 గంటలకు ప్రారంభం కావలసిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం 11:20 గంటలకు ప్రారంభమైంది. ఈ సమావేశానికి వైస్ ఎంపీపీ, చెన్నారావుపేట ఎంపీటీసీ కంది కృష్ణారెడ్డి, కోనాపురం ఎంపీటీసీ గుండాల మహేందర్, ఉప్పరపల్లి ఎంపిటిసి చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, లింగాపురం ఎంపీటీసీ పసునూటి రమేష్, లింగగిరి ఎంపిటిసి పరకాల లక్ష్మి, అమీనాబాద్ ఎంపీటీసీ కడారి సునీత, ఖాదర్ పేట ఎంపీటీసీ ధారావత్ శ్రీనివాస్, ఎల్లయ్యగూడెం ఎంపీటీసీ భూక్య రమాబాయి, భోజేర్వు ఎంపీటీసీ భూక్యా మౌనిక, పాపయ్య పేట ఎంపిటిసి మొగిలి రమాదేవి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ గఫార్ లు హాజరయ్యారు. కూర్చున్న ఐదు నిమిషాల అనంతరం ఎన్నికల పని ఉందని గ్రామాల్లో ప్రచారం చేయాలని ఎంపిటిసి సభ్యులంతా కలిసి బయటికి వెళ్లిపోయారు. అలాగే 30 గ్రామాల సర్పంచులకు గాను లింగాపురం గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్ ఒక్కరే హాజరు కావడం గమనార్హం. దీంతో ఎంపీటీసీ సభ్యులు అందరూ వెళ్లిపోవడంతో ఎంపీపీ బాదావత్ విజేందర్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా మండల సభలో ఎటువంటి తీర్మానాలు ప్రవేశపెట్టిన అమలు కావని మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ముగిస్తున్నట్లు చెప్పి బయటికి వెళ్లిపోయారు. గతంలో



రెండు సార్లు పూర్తిస్థాయి ఎంపీటీసీల కోరం లేకపోవడంతో మండల ప్రజా పరిషత్ సమావేశాలు వాయిదా పడ్డాయి. మూడోసారి ఎంపిటిసి సభ్యులందరూ హాజరైనా మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం కొనసాగకపోవడం కొసమెరుపు. అలాగే పూర్తిస్థాయిలో అధికారులు కూడా హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బానోతు పత్తి నాయక్, ఎంపీడీవో ఈగల భారతి, మిషన్ భగీరథ ఇంట్రా నర్సంపేట ఇన్చార్జి డిఈ, చెన్నారావుపేట ఏఈ మంగిలాల్, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, ఏపీవో అరుణ, ఏపీఎం ఈశ్వరయ్య, పశు వైద్యాధికారులు మంజిలాల్, రాధిక, ఎంఈఓ రత్నమాల, పంచాయతీరాజ్ వర్క్ ఇన్స్పెక్టర్ రఘు, మండల పరిషత్ సూపరిండెంట్ దయాకర్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ సమ్మయ్య, టైపిస్టు రజిత, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్ "ఐఎస్‌టిడి అకడమిక్ కనెక్ట్ ప్రోగ్రామ్ అండ్ ప్యానెల్ డిస్కషన్

**-ఇండియా ఇన్‌కార్పొరేషన్ రైజింగ్ - ఆపర్చునిటీస్ అండ్ ఛాలెంజెస్"**
**-విజయవంతంగా నిర్వాహణ**





**హసన్‌పర్తి, నవంబర్ 18, మనం న్యూస్ :** ఇండియన్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్ (ఐఎస్‌టిడి) హైదరాబాద్ వారి సౌజన్యంతో ఎంబిఏ విద్యార్థులు, అన్ని విభాగాల అధ్యాపకుల ప్రయోజనం కోసం అకడమిక్ కనెక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించింది అని ఇన్వెంటే ఓఎన్‌జిఐ, హెచ్‌ఆర్ డైరెక్టర్, సి మదన్ మోహన్ వెల్లడించారు. శనివారం కిట్స్ వరంగల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్- ఎంబిఏ విభాగము వారు కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) ఐఎస్‌టిడి అకడమిక్ కనెక్ట్ ప్రోగ్రామ్ అండ్ ప్యానెల్ డిస్కషన్ ఇండియా ఇన్‌కార్పొరేషన్ రైజింగ్ – అపర్చ్యునిటీస్ అండ్ ఛాలెంజెస్ అనే అంశంపై ఒక చర్చ ప్రోగ్రాంను విద్యార్థుల, అధ్యాపకుల మేనేజ్‌మెంట్ నైపుణ్యాభివృద్ధి సామర్థ్యాల కోసం కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని సివిల్ సెమినార్ హాల్‌లో విజయవంతంగా నిర్వహించింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఇట్టి ప్రోగ్రాంను మోడరేటర్ ఆఫ్ ప్యానెల్ డిస్కషన్, ఐఎస్‌టిడి హైదరాబాద్ వైస్ చైర్మన్, డా కె శ్రీనివాసరావు, అకడమిక్ కనెక్ట్ ప్యానలిస్ట్‌లు వరుసగా హెటెరో ల్యాబ్స్, లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్–హెచ్‌ఆర్, శ్రీనివాస్ దూలిపాల, ఇన్‌వెంట్ట్ ఓజిఎన్ఐ, డైరెక్టర్–హెచ్‌ఆర్ అండ్ కిట్స్ వరంగల్ గర్వించ దగ్గ పూర్వ విద్యార్థి సి మదన్ మోహన్, అపర్ణ కన్స్ట్రక్షన్స్, పీపుల్ డెవలప్‌మెంట్–జిఎం, జె వెంకట్, సరస్ అనలిటిక్స్, ఎంప్లాయీ ఎక్స్‌పీరియన్స్–హెడ్, డాక్టర్ పూనమ్ జిందాల్, ప్రిన్సిపాల్ ప్రొ కె అశోక్ రెడ్డి, హెడ్ ఎంబిఏ విభాగం, డా వి నివేదిత రెడ్డి లతో సంయుక్తంగా 18 నవంబర్, 2023 న కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని సివిల్ సెమినార్ హాల్‌లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రోగ్రాం ను ప్రారంభించారు. ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంతా రావు, కోశాధికారి పి నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి సతీష్ కుమార్ విద్యార్థులు, అన్ని విభాగాల అధ్యాపకుల ప్రయోజనం కోసం విజయవంతంగా నిర్వహించడం పట్ల ఎంబిఏ అధ్యాపక సమన్వయకర్తల బృందాన్ని అభినందించారు. మోడరేటర్ ఆఫ్ ప్యానెల్ డిస్కషన్, ఐఎస్‌టిడి హైదరాబాద్ వైస్ చైర్మన్, డాక్టర్ కె శ్రీనివాసరావు మాట్లాడుతూ యూజర్ ఫ్రెండ్లీ ఎకో సిస్టమ్, క్రిటికల్ ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, పార్టిరల్ థింకింగ్, పార్టిసిపెంట్స్, సొసైటీ ప్రయోజనాల కోసం ఉత్తమమైన మేనేజ్‌మెంట్ స్కిల్స్‌ను హైలైట్ చేశారు. నాలెడ్జ్ భాగం ప్రాథమికమైనది, దానిని పట్టుకోండి, ఆవిష్కరణ కోసం దరఖాస్తు చేసుకోండి. నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ నైపుణ్యాల అభివృద్ధికి ఇన్‌స్టిట్యూట్ రెండు స్తంభాలపై నిలుస్తుంది. ఇన్‌స్టిట్యూట్ రెండు స్తంభాల అయిన ప్రతిఘటన శక్తుల విశ్లేషణ, ప్రభావ శక్తుల విశ్లేషణపై నిలబదుతుంది. ఇన్‌వెండ్ట్ ఓజిఎన్ఐ యొక్క హెచ్‌ఆర్ డైరెక్టర్ అండ్ కిట్స్ గర్వించ దగ్గ పూర్వ విద్యార్థి సి మదన్ మోహన్ ప్రకారం, ఈ డైనమిక్ ప్లాట్‌ఫాం సమాజ అభివృద్ధికి విద్యార్థులు, అధ్యాపకులపై గొప్ప సానుకూల ప్రభావాన్ని సృష్టించింది. చాలా స్పష్టమైన ఆలోచనలను కలిగి ఉన్న అధ్యా పకులు తగిన, ఉత్తమంగా సరిపోయే ఫ్రేమ్‌వర్క్‌పై పని చేస్తారు. సవాళ్లను అంగీకరించండి, మీ దృఢ సంకల్ప శక్తిని వర్తింపజేయండి, గొప్ప వ్యాపారవేత్త లుగా తయారు అవ్వండి. సంతృప్తికి పరిమితి లేదు అని సగర్వంగా తెలుపుతూ ఆయన ప్రసంగాన్ని ముగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి కార్యక్రమ ప్రారంభోపన్యాసం చేశారు. విద్యార్థులకు బోధన తో కలిపి, వారికి సమగ్ర శిక్షణ ఇవ్వాలి. విద్యార్థులు ఎప్పుడూ ఇష్టపడే అట్టి ట్యూడ్, నైపుణ్యం తోపాటు వృత్తి నైపుణ్యాన్ని కలిగి ఉండే టట్లు తయారు కావాలి. ఇది నేర్చుకోవడం మాత్రమే కాదు, నైపుణ్యంను అలవర్చు కోవాలి. మేము మా కళాశాల లో నాణ్యమైన విద్యను మొదటి ప్రాముఖ్య విధానంగా తీసుకున్నాం ఈ ఉపన్యాసం, మేనేజ్ మెంట్ నైపుణ్యాభివృద్ధి టాక్ ఇన్స్టిట్యూట్ అభివృద్ధి కోసం అధ్యాపకులపై గొప్ప సానుకూల ప్రభావాన్ని సృష్టించింది. స్పష్టమైన డాక్యుమెంటేషన్‌తో ఇంపాక్ట్‌ను తప్పనిసరిగా స్వీకరించాలి. అధ్యాపకులు అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతిక రంగాలపై విజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఇది ఒక రకమైన యాజమాన్య సాంకేతిక వేదికగా నిలచింది. భవిష్యత్ కార్యాచరణలో అధ్యాపకుల మధ్య వినూత్న ఆవిష్కర ణలు వ్యవస్థాపకత సంస్కృతిని పెంపొం దించడానికి ఇవి ఉపయోగపడతాయి అని సగర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడఎంబిఏ విభాగాధిపతి డాక్టర్ వి నివేదిత రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, హెడ్, ఫిజికల్ సైన్సెస్, పిఆర్ ఓ డాక్టర్ డి ప్రభాకరా చారి, వివిధ విభాగాల విభాగాధిపతులు, డీన్ లు, కిట్స్ వరంగల్ యొక్క 130 మంది విద్యార్థులు అన్ని విభాగాల ఫ్యాకల్టీ ఎంబిఏ అధ్యాపకులు, డాక్టర్ జి రత్నాకర్, డా పి సురేందర్, డా సునీత చక్రవర్తి, డా ఎస్ సారిక, శశాంక్, జైపాల్, సిబ్బంది పాల్గొన్నారు.